బీసీల హక్కుల సాధనకు ఉద్యమాలు చేపట్టాలి



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

శుక్రవారం 13 నవంబర్ 2026 పేజీలు : 8

కలకోట ఎస్సీ కాలనీకి
మహర్దశ

రూ.59 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు ప్రారంభం

మౌలిక సదుపాయాల కల్పనతో మారనున్న కాలనీ రూపురేఖలు

స్థానికుల చిరకాల సమస్యకు పరిష్కారం



జిల్లా కేంద్ర సహకార బ్యాంక్
129వ మహాసభ





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఖమ్మం 129వ మహాజనసభ గురువారం ఉదయం 11 గంటల 30 నిమిషాలకు బ్యాంకు ప్రధాన కార్యాలయం నందు బ్యాంకు పి.ఐ.సి కమిటీ చైర్మన్,జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశ సభనందు 2025-26 సంవత్సర వార్షిక నివేదిక,జరిగిన ఖర్చులు,లాభముల కేటాయింపులు, స్టాట్యూటరీ ఆడిట్ రిపోర్ట్ లను మహాజన సభ్యులందరూ ఆమోదం తెలుపుతూ తీర్మానించారు. అదనపు ఎజెండా గా ప్రవేశపెట్టిన ఏ క్లాస్ సంఘములకు 2025-26 సంవత్సరానికి డివిడెంట్ చెల్లించుటకు, ఉద్యోగులకు ఇన్సెంటివ్ ఇచ్చుటకు, నాబార్డ్ అంబరిల్లా ప్రాజెక్టు లో భాగంగా నూతన సీబీఎస్ పినాకిల్ నకు మైగ్రేషన్ అగుటకు, ఎస్.ఎస్.పి.ఎల్ సహకార సారధి ప్రైవేట్ లిమిటెడ్ కు నాబార్డ్ వారిచే అగ్రిమెంట్ చేసుకొనుటకు చర్చించి ఆమోదించబడ్డాయి. సమావేశంలో మోటాపురం సంఘ అధ్యక్షులు భగం హేమంతరావు మాట్లాడుతూ ఎలినో కారణంగా వర్షాలు లేక రైతులు నష్టపోయిన కారణంగా వ్యవసాయ రుణములకు వడ్డీ రాయితీ కేంద్ర ప్రభుత్వం 3% ఇస్తున్న విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా 4% ఇచ్చి రైతులని ఆదుకోవాలని కోరుతూ ఇట్టి విషయాన్ని రాష్ట్ర - మిగతా5లో

పటిష్టమైన దర్యాప్తు, సాక్ష్యాధారాలతో
నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

పటిష్టమైన దర్యాప్తు,సాక్ష్యాధారాల సమర్పణతో నిందితులకు న్యాయస్థానంలో శిక్ష పడేలా కృషి చేయాలని, తద్వారా బాధితులకు సత్వర, సముచిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. - మిగతా4లో

మధిరను ఆదర్శ పట్టణంగా
తీర్చిదిద్దడమే మా ధ్యేయం
మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత

మధిర ప్రజా జ్యోతి

మధిర పట్టణాన్ని అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా, ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తమ ప్రథమ కర్తవ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని - మిగతా2లో



జిల్లా స్థా యి ఆర్ట్ అండ్ కల్చర్ పోటీలలో పిఎంసి జడ్పీహెచ్ఎస్ మడుపల్లి విద్యార్థులకు బహుమతులు



మధిర ప్రజా జ్యోతి ఖమ్మంలో జరిగిన జిల్లాస్థాయి ఆర్ట్ అండ్ కల్చర్ పోటీలలో పి.ఎం.శ్రీ జడ్పీహెచ్ఎస్ మడుపల్లి విద్యార్థులు బహుమతులు సాధించారు .జానపద నృత్యాల విభాగంలో బోడెపూడి ప్రవల్లిక (9వ తరగతి) ద్వితీయ బహుమతి పొందింది . పెన్సిల్ ఆర్ట్ డ్రాయింగ్ విభాగం లో కూరపాటి వీరమనేశ్వర్ (10 వ తరగతి)కన్సోలేషన్ బహుమతి పొందినాడు. ఈ బహుమతులను ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారిని డి .వాసంతి, పి. ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా పొందినారు . ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బూసా కోటేశ్వరరావు ఉపాధ్యాయులు బహుమతులు పొందిన విద్యార్థులను అభినందించారు.

కలకోట ఎస్సీ కాలనీకి మహర్దశ

బోనకల్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి):



మండల పరిధిలోని కలకోట గ్రామ ఎస్సీ కాలనీలో రూ. 59 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. కాలనీలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే లక్ష్యంతో చేపట్టిన ఈ పనులతో స్థానికుల చిరకాల సమస్యలకు పరిష్కారం లభించనున్నట్లు కాలనీవాసులు అన్నారు.

కాలనీలో అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేయడంతో పాటు మురుగునీటి సక్రమ పారుదలకు డ్రైనేజీలను నిర్మించనున్నారు. దీంతో వర్షాకాలంలో రహదారులపై నీరు నిలవడం, మురుగునీటి ఇబ్బందులు తగ్గడంతో పాటు ప్రజల రాకపోకలకు సౌకర్యం కలగనుంది. అభివృద్ధి పనులు పూర్తయితే కాలనీ రూపురేఖలు మారనున్నాయి. నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేయాలని స్థానికులు ఆకాంక్షించారు. పనుల ప్రారంభ కార్యక్రమంలో ఏఐసీసీ పైడిపల్లి కిషోర్ కుమార్, సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, పాలక మండలి సభ్యులు మాతంగి శ్రీనివాసరావు, యంగల కృష్ణవేణి, గ్రామ పెద్దలు తోటపల్లి కోటి, వెంగళ మోహనరావు, వెంగళ బుజ్జి, తోటపల్లి ఇజ్రాయిల్, తోటపల్లి వెంకటరత్నం, రాజశేఖర్, బలుగూరి సైదుబాబు తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ సర్వే తో వివాదాలకు శాశ్వత పరిష్కారం

మండల తహసిల్దార్ చల్లూరి సుధాకర్

నారాయణపురం గ్రామంలో భూముల రీ-సర్వే ప్రక్రియ వేగవంతం



బోనకల్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి): భూముల రీ సర్వే తో వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మండల తహసిల్దార్ చల్లూరి సుధాకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో భూముల రీ-సర్వే ప్రక్రియను భూముల రీ సర్వే ప్రక్రియ వేగవంతం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సుధాకర్ మాట్లాడుతూ... రెవెన్యూ, సర్వే శాఖ అధికారులు సమన్వయంతో నిర్వహిస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూముల రీ-సర్వే కార్యక్రమంలో భాగంగా, క్షేత్రస్థాయిలో భూముల హద్దులను కచ్చితంగా నిర్ధారించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ సుధాకర్ పర్యవేక్షణలో మండల సర్వేయర్ రవి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జంగం గూడెం మైథిలి, జిపిఓ నాగేశ్వరరావు బృందం గ్రామంలో పర్యటించి సర్వే పనులను పరిశీలించారు. వీరితో పాటు గ్రామ సర్పంచ్ కొంగల శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ కరివేద కనకరావు, గ్రామ పెద్దలు మరియు స్థానిక రైతులు పొలాల వద్దకు వెళ్లి సరిహద్దులను పరిశీలించారు. పాత పద్ధతులకు స్వస్తి చెప్పి, డీజీపీఎస్ రోవర్ల సహాయంతో అక్షాంశ, రేఖాంశాల ఆధారంగా భూముల హద్దులను పక్కాగా గుర్తిస్తున్నట్లు అధికారులు తెలిపారు. క్షేత్రస్థాయిలో రైతుల సాగులో ఉన్న భూమిని ప్రామాణికంగా తీసుకుని, ఎటువంటి అపోహలకు తావులేకుండా రైతుల సమక్షంలోనే వివరాలు నమోదు చేస్తున్నట్లు తహసీల్దార్ సీహెచ్ సుధాకర్ పేర్కొన్నారు. బై-నంబర్ల వారీగా మ్యాప్‌లు సిద్ధం చేయడం వల్ల భవిష్యత్తులో గెట్టు తగాదాలు, సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, సర్వే అనంతరం ప్రతి భూకమతానికి ప్రత్యేక గుర్తింపు (భూధార్) లభిస్తుందని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొని అధికారులకు పూర్తి సహకారం అందించారు.

మధిరను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే మా ధ్యేయం



-మొదటిపేజీ తరువాయి

సుజాత అన్నారు.గురువారం ఆమె అధ్యక్షతన జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో పట్టణాభివృద్ధి,మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పలు కీలక తీర్మానాలకు సభ్యులందరూ ఏకగ్రీవ ఆమోదముద్ర వేశారు.సమావేశం ముగిసిన అనంతరం చైర్ పర్సన్ సుజాత మాట్లాడారు.మున్సిపాలిటీని ఆర్థికంగా మరింత పటిష్టం చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా పట్టణంలో అసెస్‌మెంట్ కాని ఆస్తులను,ఆన్‌లైన్ కాని అనధికార నల్లా కనెక్షన్లను గుర్తించి క్రమబద్ధీకరించేందుకు ఇంటింటి సర్వేను ముమ్మరం చేసినట్లు వివరించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. బయో మైనింగ్ పనుల వేగవంతం,వ్యర్థాల శుద్ధికి ఆధునిక యంత్రాల సమకూర్పుతో పాటు పారిశుధ్య వాహనాల నిర్వహణపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు.పౌరుల ఫిర్యాదుల తక్షణ పరిష్కారం కోసం ప్రత్యేక వాట్సాప్ వ్యవస్థను,పారిశుధ్య పనుల పర్యవేక్షణకు అత్యాధునిక స్వచ్ఛ ఏఐ సాంకేతికతను అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించారు.రానున్న కాలంలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, పట్టణ ప్రజలకు ఎలాంటి నీటి ఎద్దడి తలెత్తకుండా పకడ్బందీ ప్రణాళికలు సిద్ధం చేశామని సామినేని సుజాత పేర్కొన్నారు.బోర్లు మరియు మోటార్ల మరమ్మతు పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపిందన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ పాల్, వైస్ చైర్మన్ కోన ధని కుమార్, కౌన్సిలర్లు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్న వైరా ఎమ్మెల్యే.

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు.
తోటకూరి రాంబాబు.



కారేపల్లి, నవంబర్ 12, ప్రజా జ్యోతి :సింగరేణి మండలంలో అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని దీనిలో భాగంగా శుక్రవారం వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తారని సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం అయన మాట్లాడుతూ మండల పరిధిలోనిఅప్పాయిగూడెం జిన్నింగ్ మిల్ నందు, కారేపల్లిసీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం కార్యక్రమం మధ్యాహ్నం 12:00 గంటలకు ప్రారంభిస్తారు. అదేవిధంగా కారేపల్లి జూనియర్ కళాశాల ప్రాంగణమునందు మధ్యాహ్నం 1:00 గంటలకుసంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలోలబ్ధిదారులకుచేయూత పింఛన్ల మంజూరు పట్టాలు,నూతన స్మార్ట్ రేషన్ కార్డులు,ఐటీడీఏ ఏజెన్సీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమాలకు మండల వ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ గ్రామ కమిటీ సభ్యులతోపాటు సీనియర్ నాయకులు హాజరుకావాలని కోరారు. మండలంలో గతంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు పూర్తికావస్తున్నాయన్నారు. మండల అభివృద్ధిలో ప్రధానంగా ఎమ్మెల్యే సహకారంతో కోట్లాది రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు నిరంతరాయంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంత మాజీ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, కడియాల సుధాకర్, అడప పుల్లారావు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్య సాయి సేవ సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలకు పౌష్టికాహార కిట్లు పంపిణీ

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ,డాక్టర్ డి. రామారావు,





ఖమ్మం జిల్లా శ్రీ సత్యసాయి సేవా సంస్థల (ట్రస్ట్) ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా ప్రతి నెల 12వ తేదీన నిర్వహిస్తున్న నిరంతర సేవా కార్యక్రమాలలో భాగంగా,గురువారం హెచ్.ఐ.వి బాధితులకు,నిరుపేద వృద్ధులకు పౌష్టికాహార కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ,డాక్టర్ డి. రామారావు ముఖ్య అతిథిగా హాజరై బాధితులకు కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ట్రస్ట్ సభ్యులు గత 15 ఏళ్లుగా క్రమం తప్పకుండా హెచ్.ఐ.వి బాధితులకు, వృద్ధులకు పౌష్టికాహారం అందించడం అభినందనీయమని ప్రశంసించారు. గత నెలలో టీ బి వ్యాధి బాధితుల కు కూడా పోషకాహార కిట్లు పంపిణి చేయడం జరిగిందని పేర్కొన్నారు.వైద్యంతో పాటు సరైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల హెచ్.ఐ.వి బాధితుల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని టీ బి వ్యాధి గ్రస్థులకు,నిరు పేదలకు వయో వృద్ధులకు మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహించాలని డాక్టర్ రామారావు సూచించారు.దాతలు, స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి సేవా కార్యక్రమాలలో మరింతగా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు,సేవాదళ్ సభ్యులు ఏ పి పి ఏ,ప్రసిడెంట్ శంకర్, డి ఎ పి సి యు సిబ్బంది,మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ హాకీ పోటీలకు బోనకల్ చిన్నారి శేష్టిత శ్రీ ఎంపిక

మట్టిలో మాణిక్యంగా మెరిసిన చిన్నారి శేష్టిత శ్రీ

రాష్ట్రస్థాయి లీగ్‌లో రజత పతకం సాధించి సత్తా చాటిన బాలిక

డిసెంబర్ 5 నుంచి జాతీయ పోటీల్లో ప్రతిభ చాటేందుకు సిద్ధం



బోనకల్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి): పల్లెటూరిలో పుట్టిన ప్రతిభకు పట్టుదల తోడైతే విజయాలు వాటంతట అవే వరిస్తాయని బోనకల్ గ్రామానికి చెందిన చిన్నారి జూపల్లి శేష్టిత శ్రీ నిరూపిస్తోంది. మారుమూల గ్రామం నుంచి క్రీడా రంగంలో అంచెలంచెలుగా ఎదుగుతూ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై బోనకల్ గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. బోనకల్ గ్రామానికి చెందిన జూపల్లి వెంకటేశ్వర్లు, వీరమ్మ మనవరాలు, జూపల్లి గోపాలరావు, బిందు దంపతుల కుమార్తె శేష్టిత శ్రీ చిన్ననాటి నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకుంది. ముఖ్యంగా ఇన్డోర్ హాకీ క్రీడలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలనే లక్ష్యంతో సాధన చేస్తోంది. ఈ క్రమంలో కర్ణాటక రాష్ట్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి లీగ్ పోటీల్లో పాల్గొని అద్భుతమైన ప్రతిభ కనబరిచింది. ప్రత్యర్థి క్రీడాకారులకు గట్టి పోటీనిస్తూ రజత పతకాన్ని సాధించి తన ప్రతిభను చాటుకుంది. ఈ ప్రతిభ ఆధారంగా డిసెంబర్ 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్న జాతీయ స్థాయి ఇన్డోర్ హాకీ పోటీల్లో కర్ణాటక రాష్ట్రం తరఫున పాల్గొనేందుకు శేష్టిత శ్రీ ఎంపికైంది. జాతీయ స్థాయిలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పాల్గొనే ప్రతిభావంతులైన క్రీడాకారులతో పోటీపడే అవకాశం లభించడం విశేషం.

ఒక చిన్న గ్రామం నుంచి జాతీయ స్థాయి క్రీడా వేదిక వరకు చేరుకోవడం వెనుక చిన్నారి కృషి, పట్టుదలతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం, శిక్షకుల మార్గదర్శకత్వం ఎంతో కీలకంగా నిలిచాయి. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ తన ప్రతిభను నిరూపించుకుంటున్న శేష్టిత శ్రీ ప్రయాణం గ్రామీణ ప్రాంతాల్లోని ఇతర బాలబాలికలకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది విద్యార్థుల్లో అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉన్నప్పటికీ సరైన ప్రోత్సాహం, శిక్షణ, అవకాశాలు లభిస్తే వారు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించగలరని ఈ విజయం మరోసారి నిరూపిస్తోంది. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన శేష్టిత శ్రీ ని చూసి బోనకల్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, తెల్లాకుల శ్రీనివాసరావు, మొర్లా శ్రీను, గుగులోతు నాగేశ్వరరావు, తేలూరి రమేష్, గంగుల పుల్లయ్య, యార్లగడ్డ రమేష్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్నారి మరిన్ని విజయాలు సాధించి జాతీయ స్థాయిలో పతకాలు గెలుచుకోవాలని ఆకాంక్షిస్తున్నారు. తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు ఆమెకు అభినందించారు.

దిన, దశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



చింతకాని నవంబర్ 12ప్రజాజ్యోతి : నరసింహపురం గ్రామానికి చెందిన నన్నక వెంకట్రామ్ తల్లి సూర్య కళ దిన,దశ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు నన్నక శ్రీనివాసరావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి, యాదవ్.అంబటి వెంకటేశ్వర్లు మడుపల్లి భాస్కర్ జోనల్ ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, కొప్పుల గోవిందరావు, నరసింహపురం గ్రామ సర్పంచ్.లోయ సుధాకర్ కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ పానకాలు పాల్గొన్నారు.

షైన్ హైస్కూల్లో విద్యార్థులకు చెకుముకి పరీక్ష



బోనకల్, నవంబర్ 12(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని స్థానిక షైన్ హైస్కూల్లో జన విజ్ఞాన వేదిక తెలంగాణ వారి చెకుముకి సైన్స్ సంబరాల సందర్భంగా విద్యార్థులకు పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలో 8 ,9 ,10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు..ఈ చెకుముకి టెస్ట్ కి సంబంధించిన పోస్టర్ షైన్ హై స్కూల్ డైరెక్టర్ షేక్ లాల్ మహమ్మద్ విడుదల చేశారు. పరీక్ష పత్రాన్ని విద్యార్థుల సమక్షంలో తెరచి సైన్స్ అధ్యాపకులైన నరేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ లాల్ మహమ్మద్ మాట్లాడుతూ... ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో షైన్ హై స్కూల్ కరస్పాండెంట్ షేక్ అన్సర్ పాషా, ప్రిన్సిపల్ అయిటి పాముల శ్వేత, అడ్మినిస్ట్రేటర్ డేగల వేలాద్రి, సైన్స్ అధ్యాపకులు నరేష్, సుబ్బారావు,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు వన సమారాధనను జయప్రదం చేయాలి..

జిల్లా మున్నూరు కాపు సంఘ నాయకుడు వెంపటి ఉపేందర్ పిలుపు...



ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి : ఖమ్మం నగరంలోని గొల్లగూడెం చెరుకూరి వారి మామిడి తోటలో ఆదివారం 15వ తేదీన నిర్వహించనున్న ఖమ్మం జిల్లా మున్నూరు కాపు వన సమారాధన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా మున్నూరు కాపు సంఘ నాయకుడు వెంపటి ఉపేందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్నూరు కాపు కుల బాంధవులందరూ ఐక్యంగా ముందుకు సాగుతూ, కుల సంఘ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. వన సమారాధన కార్యక్రమాలు కుల బాంధవుల మధ్య ఆత్మీయతను, ఐక్యతను పెంపొందించడంతో పాటు పరస్పర స్నేహ సంబంధాలను బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపు కుటుంబాలు, యువత, సంఘ నాయకులు, పెద్దలు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు సమాజంలో ఐక్యతా భావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ వన సమారాధనను ప్రతి ఒక్కరూ తమ కార్యక్రమంగా భావించి, విజయవంతం చేయాలని వెంపటి ఉపేందర్ విజ్ఞప్తి చేశారు.

పటిష్టమైన దర్యాప్తు,సాక్ష్యాధారాలతో నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి

-మొదటిపేజీ తరువాయి



పోలీస్ కమిషనర్ కార్యాలయంలో గురువారం జరిగిన నేర సమీక్షా సమావేశం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కేసుల ట్రయల్ ప్రక్రియలో పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని, విచారణ సమయంలో తలెత్తే లోపాలు,పొరపాట్లను గుర్తించి సరిదిద్దుకోవాలని సూచించారు.కేసులకు సంబంధించిన ఆధారాలు,సాక్ష్యాధారాలు ఈ-సాక్ష్య యాప్‌లో నిబంధనల ప్రకారం నమోదు చేసి,దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలి. నిర్ణీత గడువులో నాణ్యమైన ఛార్జ్‌షీట్లు న్యాయస్థానాల్లో దాఖలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి చెప్పారు.రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు అత్యంత కీలకమైన వైద్యం అందించి ప్రాణాలు రక్షించడంతో పాటు బాధిత కుటుంబంపై చికిత్స ఖర్చుల భారం తగ్గించేందుకు అమలవుతున్న పీఎం రహత్ పథకం ద్వారా ప్రభుత్వం గరిష్టంగా రూ. 1.50 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్స అందిస్తు విషయాన్ని ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.అదేవిదంగా గంజాయి వినియోగదారులను పట్టుకున్న సందర్భాల్లో కేవలం వినియోగదారులకే పరిమితం కాకుండా, వారికి గంజాయి సరఫరా చేసిన వ్యక్తుల వివరాలను లోతుగా విచారించాలని, గంజాయి సరఫరా వెనుక ఉన్న ప్రధాన వ్యక్తులు, సరఫరా నెట్‌వర్క్,అసలు మూలాలను గుర్తించి, మూలాల నుంచే గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేలా సమగ్ర దర్యాప్తు చేపట్టాలని, నిందితులందరిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి జరిగే అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని,సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పదేపదే నేరాలకు పాల్పడుతున్న నేరస్థులను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి. వారి కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తూ, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.సెకండ్‌హ్యాండ్ వాహనాల విక్రయదారుల వద్ద ఉన్న వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు, యాజమాన్య బదిలీ పత్రాలు,ఇతర ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి. సరైన పత్రాలు లేని వాహనాల విక్రయాలు జరగకుండా ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు చేపట్టాలన్నారు.పోలీస్ అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించి,నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి.క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపడుతూ అమలు తీరును సమీక్షించాలన్నారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతిరెడ్డి, శ్రీనివాసులు, సాంబరాజు, నరసింహారావు, సర్వర్, సత్యనారాయణ,సిఐ లు పాల్గొన్నారు.

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అత్యాధునిక బయో మెడికల్ వేస్ట్ స్టోరేజ్ రూమ్స్ ప్రారంభం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య వ్యర్థాల నిర్వహణను మరింత పకడ్బందీగా, పరిశుభ్రంగా మరియు పర్యావరణహితంగా నిర్వహించేందుకు బయో మెడికల్ వేస్ట్ నిర్వహణ ప్రమాణాలు, నమూనాల ప్రకారం అత్యాధునిక బయో మెడికల్ వేస్ట్ స్టోరేజ్ రూమ్స్‌ను నిర్మించడం జరిగింది.ఈ నూతన భవనాన్ని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.నరేందర్, అసిస్టెంట్ డైరెక్టర్ సంతోష్ , నర్సింగ్ ఆఫీసర్లు,పారిశుద్ధ్య విభాగపు సూపర్వైజర్ల సమక్షంలో ప్రారంభించారు.ఈ స్టోరేజ్ రూమ్స్‌లో బయో మెడికల్ వ్యర్థాలు మరియు సాధారణ వ్యర్థాలను వాటి స్వభావాన్ని బట్టి వేర్వేరుగా సేకరించి నిల్వ చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పసుపు, ఎరుపు, నీలం, తెలుపు రంగుల విభాగాల ద్వారా వివిధ రకాల వైద్య వ్యర్థాలను నిబంధనల ప్రకారం వేరు చేయడానికి ప్రత్యేక గదులను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లకు బయో మెడికల్ వేస్ట్ మరియు జనరల్ వేస్ట్ మధ్య ఉన్న వ్యత్యాసాలు, వాటిని వేర్వేరుగా సేకరించడం, సరైన రంగుల కంటైనర్లలో వేయడం, వ్యర్థాల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఆసుపత్రి పరిశుభ్రత, రోగుల భద్రత, వైద్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణకు బయో మెడికల్ వేస్ట్ నిర్వహణ ఎంతో కీలకమని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ బయో మెడికల్ వేస్ట్ నిర్వహణ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్లు, పారిశుద్ధ్య విభాగపు సూపర్వైజర్లు, శానిటేషన్ వర్కర్స్ పాల్గొన్నారు.





గేటు కారేపల్లి శివాలయానికి మైకు సెట్ వితరణ.



కారేపల్లి,నవంబర్ 12, ప్రజా జ్యోతి : సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా సమేత రామలింగేశ్వర స్వామి ఆలయానికి సుమారు 20వేల రూపాయల విలువ చేసే మైకు దానికి సంబంధించిన పరికరాలను గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన పరసా సనత్ కుమార్ గురువారం వితరణ చేశారు. క్రీస్తు శేషులు చెరుకు వేణుగోపాలరావు జ్ఞాపకార్థం వారి మామగు పరసా సనత్ కుమార్ శివాలయమునకు భక్తుల సౌకర్యార్థం ఆలయ పూజారి బాసుమంచి వాసుదేవ శర్మ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గేట్ కారేపల్లి సర్పంచ్ పూసం ఎల్లయ్య,సాయిని తిరుపతయ్య, నూకల నగేష్, సాయిని నరసింహారావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం గ్రామ శాఖ సభ్యుడు జాన్ సైమన్ గుండెపోటుతో మృతి



బోనకల్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి): బోనకల్ గ్రామానికి చెందిన సిపిఎం గ్రామ శాఖ సభ్యుడు నారపోగు జాన్ సైమన్ (65) గుండెపోటుతో గురువారం హైదరాబాదులో మృతి చెందాడు. మృతినీకి భార్య ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. రైల్వే శాఖలో మజ్దూర్ యూనియన్ లో నారపోగు జాన్ సైమన్ అనేక పదవుల నిర్వహించారు. రైల్వే ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారంలో జాన్ సైమన్ కీలకపాత్ర నిర్వహించాడు. జాన్ సైమన్ సహచర ఉద్యోగుల నుంచి అనేక ప్రశంసలు అందుకొన్నారు. రైల్వే శాఖలో ఉద్యోగ విరమణ అనంతరం సిపిఎం లో చేరాడు. బోనకల్ గ్రామ శాఖలో ప్రధాన నాయకుడిగా ఉంటూ తనదైన శైలిలో పార్టీ అభివృద్ధికి, కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో జరిగే ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేవాడు. అయితే గురువారం బోనకల్ నుంచి హైదరాబాదులో ఉంటున్న తన కుమారుడు వద్దకు వెళ్లాడు. మధ్యాహ్నం సమయంలో కుమారుడు ఇంటి వద్దనే గుండెల్లో నొప్పి వస్తుందని కుమారుడికి చెప్పడంతో వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని గురువారం స్వగ్రామం కుటుంబ సభ్యులు తరలించారు. శుక్రవారం నాడు అంత్యక్రియల నిర్వహించనున్నట్లు సిపిఎం నాయకులు తెలిపారు. జాన్ సైమన్ మృతి పట్ల సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, మండల కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాసరావు గ్రామ శాఖ కార్యదర్శి ఉప్పర శ్రీను తదితరులు తీవ్ర సంతాపం తెలిపారు.

జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ 129వ మహాసభ

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని అధ్యక్షుల వారిని కోరారు. వివిధ సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్ష లేమి కారణంగా రైతుల రుణాలకు మారిటోరియం ప్రకటించాలని కోరారు, సంఘముల ద్వారా పామ్ ఆయిల్ కలెక్షన్ సెంటర్స్ ప్రారంభించాలని,సంఘమునందు సోలార్ ప్లాంట్లను స్థాపించి సంఘమునకు విద్యుత్తు వ్యాపార అవకాశం వస్తుందని,ప్రభుత్వము దాన్యం కొనుగోలు నకు సరైన మద్దతు ధర ఇస్తే రైతులను దళారుల నుంచి కాపాడి, వారి ఆదాయాన్ని పెంచినట్లు అవుతుందని కోరారు. మత్స్య సహకార సంఘముల అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మత్స్యకారులు కూడా ఈ సంవత్సరం జీవనోపాధిని కోల్పోయి తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని మత్స్యకారులను కూడా గుర్తించి ప్రభుత్వం వారికి కూడా ఆర్థిక సహాయం అందించాలని ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు సమావేశమునకు సంఘ అధ్యక్షులు అధిక సంఖ్యలో పాల్గొని డిమాండ్లను,అభ్యర్థనలను బ్యాంకు చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు, సంఘ అధ్యక్షులు బేతుపల్లి చెరువు నందు జరిగిన రెస్క్యూ ఆపరేషన్ లో జిల్లా కలెక్టర్ పనితీరుని అభినందించారు,ఖమ్మం జిల్లా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ శాఖ మంత్రి గా ఉండడం వారి సారథ్యంలో మనందరం పనిచేయడం చాలా సంతోషకరమని తెలుపుతూ మంత్రిగారు పామ్ ఆయిల్ సాగు రైతులకి ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తుకు మేలు జరుగుతుందని తెలియపరుస్తూ రైతులకు అడుగడుగున అండగా ఉంటూ ఎంతో తోడ్పాటున ఇవ్వడం మనందరి అదృష్టంగా



భావించాలని వ్యక్తపరిచారు. బ్యాంకు పి ఐ సి అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధ్యక్షుల డిమాండ్లన్నీ పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని బ్యాంకు సీఈఓ గారిని ఆదేశించారు. బ్యాంకు సీఈఓ ఎన్ వెంకట ఆదిత్య మాట్లాడుతూ బ్యాంకు యొక్క ప్రతి నిర్ణయము రైతు శ్రేయస్సు కోరే విధంగా తద్వారా సంఘములకు లాభము వాటిల్లు విధంగా ఉంటుందని కావున గౌరవ సంఘ అధ్యక్షులు అందరూ బ్యాంకుతో సమన్వయమై ప్రయాణించాలని అభ్యర్థించారు.ఈ సమావేశానికి ఖమ్మం జిల్లా సహకార అధికారి జి గంగాధర్ రావు, కొత్తగూడెం జిల్లా సహకార అధికారి ఏ శ్రీనివాసరావు, డిస్టిక్ అగ్రికల్చర్ ఆఫీసర్ పుల్లారావు, బ్యాంకు డీజీఎం జి ఉదయశ్రీ, జి. వేణుగోపాల్ రావు,ఎం సర్వేశ్వరరావు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయాలపై పోలీసుల నిఘా

పువ్వాడ ఉదయ్‌నగర్‌లో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు

రఘునాథపాలెం: ప్రజా జ్యోతి మండలం పరిధిలోని పువ్వాడ ఉదయ్‌నగర్ పరిసరాల్లో గంజాయి విక్రయాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. విద్యార్థులు, యువతను లక్ష్యంగా చేసుకుని కొన్ని దుకాణాల్లో గంజాయిని చాక్లెట్లు, సిగరెట్లు, పౌడర్ రూపంలో విక్రయిస్తున్నారన్న సమాచారంతో రఘునాథపాలెం పోలీసులు నార్కోటిక్ డాగ్ స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు చేపట్టారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ ఆధ్వర్యంలో పాడుబడ్డ బంగ్లాలు, నిర్మానుష్య ప్రాంతాలు, పార్కులు, కిరాణా దుకాణాలు, పాన్‌షాపులను క్షుణ్ణంగా పరిశీలించారు. గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు అనుమానిస్తున్న ప్రాంతాల్లో శునక దళంతో మాదకద్రవ్యాల



ఆనవాళ్లను గుర్తించే ప్రయత్నం చేశారు. దుకాణాల ముసుగులో మాదకద్రవ్యాల విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ హెచ్చరించారు

సిపిఎం సీనియర్ నాయకుడు బండి గోవిందు గుండెపోటుతో మృతి

నివాళులర్పించిన సిపిఎం, బి ఆర్ ఎస్ నాయకులు

బోనకల్, నవంబర్ 12(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ బండి గోవిందు(65) గురువారం గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతు దేహ నికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు పార్టీ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బండి గోవిందు గీత కార్మికు ఉద్యమంలో సిపిఎం పార్టీ నిర్వహించే పోరాటాల్లో పాల్గొన్నారు కీలక పాత్ర పోషించాడు. కమ్యూనిస్టులు నిబద్ధత కలిగిన నాయకుడు బండి గోవిందు అన్నారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, సిపిఎం సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, దొండపాటి నాగేశ్వరరావు మందా



సైదులు, రావినూతల గ్రామం ఉప సర్పంచ్ దొండపాటి సత్యనారాయణ, సిపిఎం గ్రామ మాజీ సర్పంచ్ గుగులోత్ పంతు, మాజీ ఎంపీటీసీ గండు సైదులు, సిపిఎం నాయకులు కొంగర గోపి ,మంద వీరభద్రం, ఎస్కే నన్నేసా ఎరగాని నాగరాజు, పటాన్ అఫ్జల్, ధరావత్ కృష్ణ ,వట్టి కొండ శ్రీలక్ష్మి, సిపిఎం సీనియర్ నాయకులు ఎరగాని కోటప్ప, గుండ గాని నరసింహ, యు టి ఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ ,సిపిఎం స్టేషన్ శాఖ కార్యదర్శి మచ్చ గురవయ్య, సిపిఎం నాయకులు కొమ్మినేని పిచ్చయ్య, బిఆర్ఎస్ మండల నాయకులు మూడావత్ సైదా, అజ్మీరా గోపి ,వరుసగాని మలుసూర్ తదితరులు ఉన్నారు.

నర్సింగ్ కళాశాల ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

16 నుంచి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం



చింతకాని నవంబర్ 12ప్రజాజ్యోతి : లచ్చగూడెంలో ఈ నెల 16వ తేదీ నుంచి నర్సింగ్ కళాశాల అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్టేడియం భవనాన్ని నర్సింగ్ కళాశాల నిర్వహణకు అనువుగా వినియోగించనున్నారు. ఈ నేపథ్యంలో కళాశాల ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పించాల్సిన మౌలిక వసతులను అడిషనల్ కలెక్టర్ శ్రీజ పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. అడ్మిషన్లు ప్రారంభమయ్యే నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ కొప్పుల రజిని, ఆత్మ కమిటీ డైరెక్టర్ కొప్పుల గోవిందరావు, టీఎస్ఎంఎస్ఐడీసీ ఈఈ ఉమామహేశ్వరరావు, ఎంపీడీఓ చుంచు శ్రీనివాసరావు, నర్సింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రమాదేవి, ఏఈ జమలయ్య, , దమ్మలపాటి గోపి తదితరులు పాల్గొన్నారు.

కారు ఢీకొన్న ద్విచక్ర వాహనం

ద్విచక్ర వాహనదారుడు కి తీవ్ర గాయాలు




బోనకల్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి): కారును ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామ సమీపంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణాజిల్లా చందర్లపాడు గ్రామానికి చెందిన కామనబోయిన గోపీచంద్ తన ద్విచక్ర వాహనంపై చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి వెళ్లి తన స్నేహితుడిని దించి తిరిగి వస్తున్న సమయంలో విజయవాడ నుండి ఖమ్మం కి వెళు న్న చౌడవరపు ప్రశాంతి కారును అతివేగంగా ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో గోపీచంద్ కు తీవ్ర గాయాలయ్యాయి. కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయింది. వెంటనే స్థానికులు 108 కి సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకొని గాయాలైన గోపీచంద్ కు ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ముదిగొండ మండలంలో గ్రానైట్ అక్రమ తవ్వకాలు..!

భూమి చదును పేరుతో విలువైన గ్రానైట్ రాళ్ల తవ్వకం.. బ్లాస్టింగ్‌తో రాళ్ల వెలికితీత..!

అనుమతులు లేకుండానే తవ్వకాలు.. ఐదు రోజులుగా అర్ధరాత్రి వేళల్లో లారీల ద్వారా రాళ్ల తరలింపు..!

అనుమతులు లేవని స్పష్టం చేసిన తహసీల్దార్ బాబ్జీ ప్రసాద్



ముదిగొండ నవంబర్ 12(ప్రజా జ్యోతి) ముదిగొండ ముదిగొండ మండలం గోకినేపల్లి రెవెన్యూ పరిధిలో గ్రానైట్ అక్రమ తవ్వకాల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. భూమి చదును పేరుతో విలువైన గ్రానైట్ రాళ్లను తవ్వి బయటకు తీస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండానే గ్రానైట్ రాళ్లను బ్లాస్టింగ్ చేసి వెలికితీస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. మరోవైపు తవ్విన గ్రానైట్ రాళ్లను గత ఐదు రోజులుగా అర్ధరాత్రి వేళల్లో లారీల ద్వారా రహస్యంగా తరలిస్తున్నట్లు గ్రామస్థుల నుంచి సమాచారం అందుతోంది. భూమి చదును ముసుగులో అసలు గ్రానైట్ తవ్వకాలే జరుగుతున్నాయా..! అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ అనుమతులు లేకుండా బ్లాస్టింగ్, తవ్వకాలు, రవాణా జరుగుతున్నాయనే ఆరోపణలపై సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈ వ్యవహారంపై తహసీల్దార్ బాబ్జీ ప్రసాద్‌ను వివరణ కోరగా, గోకినేపల్లి గ్రామ పరిధిలో భూమి చదును చేయడానికి గానీ, గ్రానైట్ రాళ్ల తవ్వకాలకు గానీ తమ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు జారీ చేయలేదని స్పష్టం చేసినట్లు తెలిసింది. అధికారుల అనుమతులు లేకపోతే తవ్వకాలు ఎలా జరుగుతున్నాయి..! అర్ధరాత్రి వేళల్లో లారీల్లో రాళ్లను తరలిస్తున్నది ఎవరు..! బ్లాస్టింగ్‌కు అనుమతులు ఉన్నాయా..! అనే ప్రశ్నలు స్థానికంగా చర్చకు దారితీస్తున్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ, మైనింగ్, పోలీస్ శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, ఆరోపణలపై నిజానిజాలు నిగ్గు తేల్చాలని గ్రామస్థులు కోరుతున్నారు.

జాతీయ రహదారి పై ఆటో-కారు ఢీ...

ఐదుగురు కు తీవ్ర గాయాలు... చికిత్స పొందుతూ యువతి మృతి.





నేలకొండపల్లి, నవంబర్ 12 ప్రజా జ్యోతి: ఖమ్మం పట్టణం కు చెందిన సంగోజు నవ్య (27), సంగోజు దివ్వ (24) లు బుధవారం కారు లో విజయవాడ వెళ్లి ఖమ్మం కు తిరుగు ప్రయాణమైయ్యారు. కోదాడ-ఖమ్మం జాతీయ రహదారి పై నేలకొండపల్లి మండలం కు వచ్చేసరికి అర్ధరాత్రి అయ్యింది. ఆచార్లగూడెం సమీపంలోని ఫ్లైఓవర్ వద్దకు రాగాను కారు డ్రైవర్ అతి వేగంగా.. నిర్లక్ష్యంగా నడుపుతూ కారు కోదాడ నుంచి ఖమ్మం వస్తున్న ఆటో ను బలంగా ఢీకొట్టాడు. దీంతో కారు-ఆటో రెండు కూడ పల్టీలు కొట్టి జాతీయ రహదారి నుంచి పక్కన ఉన్న సర్వీస్ రోడ్డు పై పడ్డాయి. .దీంతో కారులో ప్రయాణిస్తున్న నవ్య. దివ్య. కారు డ్రైవర్ దుర్గాప్రసాద్. లకు తీవ్ర గాయాలైయ్యాయి. అదే విధంగా ఆటోలో ఉన్న మరో ఇద్దరు కూడ బలమైన గాయాలైయ్యాయి. హైవే అంబులెన్స్ ద్వారా ఖమ్మం హస్పిటల్ కు తరలించారు. క్షతగాత్రులలో దివ్వ గురువారం మృతి చెందింది. కారు డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని మృతురాలి తండ్రి వెంకటచారీ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వారిని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం లోని ఓ ప్రవేట్ హస్పిటల్ కు లో చేర్పించారు. మరి కొద్ది దూరంలోనే ఫ్లైఓవర్ పై ప్రమాదం జరిగి ఉంటే పెను ప్రమాదం జరిగేదని స్థానికులు పేర్కొంటున్నారు. మరో 20 నిమిషాలలో ఇంటికి వస్తామని చెప్పిన కొద్ది సమయంలోనే ఈ ప్రమాదం జరిగిందని...కూతురు ను కోల్పోయామని కుటుంబ సభ్యులు రోధిస్తున్న తీరు పలువురు ను కలిచివేసింది. ప్రమాదంలో కారు, ఆటో లు పూర్తిగా దెబ్బతిన్నాయి. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బొమ్మెర రామ్మూర్తికి ఘనంగా జన్మదిన వేడుకలు

శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించిన సర్పంచులు



చింతకాని, నవంబర్ 12 (ప్రజాజ్యోతి): తిరుమలాపురం, కోమట్లగూడెం గ్రామాల్లో బొమ్మెర రామ్మూర్తి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తిరుమలాపురం సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, కోమట్లగూడెం సర్పంచ్ కొండూరు పరిశుద్ధ రావు ఆయనను ప్రత్యేకంగా అభినం దించారు. గ్రామ పెద్దలు,అభిమానుల కోలాహలం మధ్య రామ్మూర్తిని ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన చేత కేక్ కట్ చేయించి, స్వయంగా తినిపించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ.. రామ్మూర్తి ఆయురారో గ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆయన మరిన్ని విజయాలు సాధించాలని, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందం గా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో పలువురు గ్రామస్తులు, అభిమానులు పాల్గొన్నారు.

కామేపల్లి మండలంలో వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ,

ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్య,

92 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ,

కామేపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 12 కామేపల్లి మండలంలోని నూతనంగా నాలుగు లక్షల 50వేల మంది అర్హులైన లబ్ధిదారులు మంజూరు చేసిన పింఛన్లు భాగంగా కామేపల్లి మండలంలోని వితంతువులకు వికలాంగులకు ఒంటరి మహిళలకు గీత కార్మికులకు మంజూరు చేసిన పింఛన్లు అందులో భాగంగా 62 మందికి మందిరైన పింఛన్ పత్రాలను లబ్ధిదారులకు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య గారి చేతులమీదుగా అందజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అతి కొద్ది రోజుల్లోనే 6 గ్యారంటీలలో రాష్ట్రంఒకటైన మహిళలకు ఉచితంగా ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించిన ఘనత మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఇదే అని ఎమ్మెల్యే కోరం కనకయ్య గారు అన్నారు. ప్రజా ప్రభుత్వ అధికారంలోకి వస్తే అమలు చేస్తామని ఆరు గ్యారెంటీలు అమలుచేస్తామని. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ కూడా సంక్షేమ పథకాల ఆగకూడదని ప్రజా అవసరాలేదేయంగా ప్రతిక్షణం ప్రతి రూపాయ కూడా ప్రజల కోసం హెచ్చిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ ప్రజా ప్రభుత్వం అనే కొనియాడారు. ప్రజలందరూ మనకు మంచి చేస్తున్న ప్రభుజ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరం కనకయ్య గారు అన్నారు. 62 మందికి పింఛన్ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు. డిసిసిబి డైరెక్టర్ మల్లిబాబు యాదవ్ స్థానిక సర్పంచ్ అజ్మీర బుల్లి కొండయ్య గూడెం కామేపల్లి సొసైటీచైర్మన్ ధనియాకుల హనుమంతరావు పుచ్చకాయల వీరభద్రం జిల్లా కాంగ్రెస్ కమిటీ సెక్రటరీ పత్ అహ్మద్. తోటకూరి శివయ్య ఏఎంసి డైరెక్టర్లు గబ్రు నాయక్. ప్రజా ప్రతినిధులు నాయకులు సర్పంచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా అనాథాశ్రమానికి సర్వజ్ఞ స్కూల్ విద్యార్థుల సందర్శన

---మదర్ థెరిస్సా అనాథాశ్రమానికి సర్వజ్ఞ స్కూల్ విద్యార్థులు నిత్యావసర వస్తువులు, పండ్లు మరియు ఆహార పదార్థాల పంపిణీ.

ఖమ్మం ప్రతినిధి: (ప్రజా జ్యోతి) నవంబర్: 12 సర్వజ్ఞ స్కూల్ ఆధ్వర్యంలో 3వ తరగతి నుండి 5వ తరగతి వరకు అభ్యసిస్తున్న విద్యార్థులు స్థానిక మదర్ థెరిస్సా అనాథాశ్రమాన్ని సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా సర్వజ్ఞ పాఠశాల యజమాన్యం సౌజన్యంతో అనాథాశ్రమంలోని పిల్లలకు బియ్యం, అరటిపండ్లు, బిస్కెట్లు, పండ్లు మరియు ఇతర నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ: "చిన్నతనం నుంచే విద్యార్థులలో సేవా భావాన్ని, సామాజిక బాధ్యతను పెంపొందించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించాము. సమాజంలో నిరుపేదలు, అనాథ పిల్లల పట్ల దయ, కరుణ కలిగి ఉండటం అత్యంత ఆవశ్యకం. పుస్తక పరిజ్ఞానంతో పాటు మానవీయ విలువలను నేర్పించడమే సర్వజ్ఞ స్కూల్ యొక్క ముఖ్య ఉద్దేశం." పాఠశాల డైరెక్టర్ కె. నీలిమ మాట్లాడుతూ: "పిల్లల్లో పంచుకునే తత్వాన్ని (గ్రహ్ణుతీఅఅస్త్ర ఉ ఙ్ఞుతీఅఅస్త్ర), తోటివారికి సహాయం చేసే గుణాన్ని అలవర్చడానికి ఇటువంటి క్షేత్ర స్థాయి పర్యటనలు ఎంతగానో ఉపయోగపడతాయి. మదర్ థెరిస్సా అనాథాశ్రమంలోని పిల్లలతో మన పాఠశాల విద్యార్థులు సమయం గడపడం, వారికి కావలసిన పండ్లు, బియ్యం, బిస్కెట్లు అందజేయడం వారికి ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. రాబోయే రోజుల్లో కూడా ఇటువంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను మా పాఠశాల తరఫున కొనసాగిస్తాము." అనాథ



పిల్లలకు చేయూతనందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని సర్వజ్ఞ స్కూల్ చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, డైరెక్టర్ కె. నీలిమ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వజ్ఞ స్కూల్ 3వ, 4వ మరియు 5వ తరగతి విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, అనాథాశ్రమ నిర్వాహకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులంతా ఏకమై తీన్మార్ మల్లన్న పాదయాత్రను విజయవంతం చేయాలి

టీఆర్పీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు దామల సత్యం

నవంబర్ 19న ఖమ్మంలో జరిగే పాదయాత్రకు విద్యార్థులకు ఆహ్వానం -- పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు

ఖమ్మం: నవంబర్ 12 తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఖమ్మం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో విద్యార్థులను కలిసి, ఈ నెల 19వ తేదీన ఖమ్మం జిల్లాలో నిర్వహించనున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, గౌరవ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారి పాదయాత్రను విజయవంతం చేయాలని కోరుతూ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా అధ్యక్షులు దామల సత్యం మాట్లాడుతూ.. విద్యార్థులు సమాజ మార్పులో కీలక పాత్ర పోషించాలని, విద్యార్థుల హక్కులు, నిరుద్యోగుల సమస్యలు, సామాజిక న్యాయం, బహుజన రాజ్యాధికార సాధన కోసం జరిగే పోరాటాల్లో యువత, విద్యార్థులు భాగస్వాములు కావాలని అన్నారు. ఈ నెల 19న ఖమ్మంలో జరిగే తీన్మార్ మల్లన్న గారి పాదయాత్రకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బహుజనుల హక్కుల సాధన, విద్యార్థుల సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం కోసం సాగుతున్న ఈ పాదయాత్రలో ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు దామాల సత్యం, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు పెరమలపల్లి నాగార్జున, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు తేలపుట్ట జగపతి, మేడి పండు విద్యార్థి విభాగం నాయకులు ఆదూరి అజయ్ శ్రీను రాజేష్ వెంకట్ రమణ తదితరులు పాల్గొన్నారు.

నారాయణ స్కూల్‌లో ఘనంగా స్పోర్ట్స్ డే వేడుకలు

ఖమ్మం ప్రతినిధి: (ప్రజా జ్యోతి) నవంబర్: 12 ఖమ్మం : నారాయణ పాఠశాలలో నారాయణ ప్రీమియర్ లీగ్ (ఎన్.పి.ఎల్) 2026--27లో భాగంగా బ్రాంచ్ లెవల్ ఈ చాంప్స్ స్పోర్ట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్.రాంకీ హాజరయ్యారు . ప్రత్యేక ఆహ్వానితులుగా ఆర్.ఐ క్రాంతి కుమార్ , కో ఆర్డినేటర్ వినోద లక్ష్మి పాల్గొన్నారు . ఈ సందర్భంగా విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వం , క్రమశిక్షణ , నాయకత్వ లక్షణాలు మరియు జట్టుగా పనిచేసే నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో క్రీడలు ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పాఠశాల ప్రిన్సిపల్ నవీన్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు . చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు ప్రతిభ



కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో ఈ చాంప్స్ టీచర్స్ , పీఈటీలు చందు పావని, లైఫ్ స్కిల్స్ ట్రైనర్ నరేష్ పాల్గొన్నారు .

పట్టభద్రుల మద్దతుతో బిజెపి అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి

కల్లూరులో పట్టభద్రుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి పిలుపు



కల్లూరు, నవంబర్ 12 : ప్రజా జ్యోతి ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి విజయానికి పట్టభద్రులంతా సమిష్టిగా కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ, జాతీయ నాయకులు డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చినారు. గురువారం కల్లూరు పట్టణంలో ఆయన ఆధ్వర్యంలో పట్టభద్రుల సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగ యువతీ యువకుల సమస్యలను శాసనమండలిలో బలంగా వినిపించే గొంతుక గా బిజెపి అభ్యర్థి నిలుస్తారని పేర్కొన్నారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేసే అభ్యర్థికి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరి రామలింగేశ్వర రావు, నున్న రవి, మండల అధ్యక్షులు గుమ్మ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల మద్దతుతో బిజెపి అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి

కల్లూరులో పట్టభద్రుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి పిలుపు



కల్లూరు, నవంబర్ 12 : ప్రజా జ్యోతి ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి విజయానికి పట్టభద్రులంతా సమిష్టిగా కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ, జాతీయ నాయకులు డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి పిలుపునీచ్చినారు. గురువారం కల్లూరు పట్టణంలో ఆయన ఆధ్వర్యంలో పట్టభద్రుల సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగ యువతీ యువకుల సమస్యలను శాసనమండలిలో బలంగా వినిపించే గొంతుక గా బిజెపి అభ్యర్థి నిలుస్తారని పేర్కొన్నారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేసే అభ్యర్థికి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరి రామలింగేశ్వర రావు, నున్న రవి, మండల అధ్యక్షులు గుమ్మ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై సమీక్ష... సర్పంచుల స్వల్ప హాజరు



కల్లూరు, నవంబర్ 12 : ప్రజా జ్యోతి కల్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సర్వసభ్య సమావేశం ఎంపీడీవో డి చంద్రశేఖర్ అధ్యక్షతన స్పెషల్ ఆఫీసర్ సుమన్ చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ బ్రహ్మేశ్వరరావుతో పాటు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మండల పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ఆయా శాఖల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సమీక్షించిన అధికారులు అయితే ప్రజాప్రతినిధులైన గ్రామ సర్పంచ్ లు హాజరు మాత్రం స్వల్పంగా ఉండటం సమావేశంలో చర్చనీయాంశంగా మారింది. గ్రామస్థాయి సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలు కనుగొనాల్సిన సర్వసభ్య సమావేశానికి సర్పంచులు తక్కువ సంఖ్యలో హాజరు కావడం గమనార్హం. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం కీలకమని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు సంక్షేమ భరోసా

69 మందికి రూ.69.08 లక్షల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



కల్లూరు, నవంబర్ 12 : ప్రజా జ్యోతి కల్లూరు మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు. గురువారం కల్లూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో తహశీల్దార్ బ్రహ్మేశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 69 మంది లబ్ధిదారులకు రూ.69,08,004 విలువైన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమం పేద కుటుంబాల ఆర్థిక అభివృద్ధి రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఫాలో పథకాలను అమలు చేస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇందిరమ్మ ఇండ్లు ఉచిత విద్యుత్ ఆరోగ్యశ్రీ రైతులకు గిట్టుబాటు ధర సన్నబియ్యం పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తోందని వివరించారు. పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ మహిళా సాధికారత రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొట్రు అర్జున్ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు భూక్య రాంబాయి, దాసరి సుధారాణి, ఉబ్బన రాంబాబు, గుండ్ల పుల్లా రావు, జిల్లెల్ల స్వాతి భాస్కర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సర్పంచులు బూదాటి గీత నారపరెడ్డి, దేవా బోయిన నాగమణి, బి.ఉమారాణి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు సంబంధిత శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతకాని మండల అభివృద్ధికి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు –ఎఎంసి చైర్మన్ అంబటి



చింతకాని నవంబర్ 12ప్రజాజ్యోతి : చింతకాని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి చుంచు శ్రీనివాసరావు అధ్యక్షతన మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో చింతకాని మండల అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు.

భట్టి విక్రమార్క చేపట్టిన చారిత్రాత్మక ప్రజా ప్రస్థానం పాదయాత్ర సందర్భంగా ప్రజల మధ్యకు వెళ్లి వారి కష్టాలు, సమస్యలను స్వయంగా తెలుసుకున్నారని,పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, విద్య, వైద్యం,పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన గత మూడు సంవత్సరాల్లో చింతకాని మండలానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 853 మంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, ప్రస్తుతం అవి నిర్మాణ దశలో కొనసాగుతున్నాయని తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలోనూ మండలంలో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశారని గుర్తు చేశారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలకే దక్కుతుందని అన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో చింతకాని మండలంలో లబ్ధిదారుల అభిప్రాయాలకు, ఇష్టాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం నిర్ణయించిన ప్రాంతాల్లో సుమారు 250 ఇళ్ల నిర్మాణాలు చేపట్టిందని అంబటి విమర్శించారు. అదేవిధంగా మన ప్రియతమ నాయకురాలు, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ పేరు మీద ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా కల్పించే ఇందిరా మహిళా బీమా యోజన పథకాన్ని ఈ నెల 19వ తేదీన రాష్ట్ర ప్రబుత్వం ప్రారంభించనున్నట్లు తెలిపారు.

చింతకాని మండలానికి మంజూరైన 1,254 పెన్షన్లకు సంబంధించి ఈ నెల 18వ తేదీలోపు అర్హులైన లబ్ధిదారులందరికీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా మంజూరు పత్రాలు అందజేయనున్నట్లు అంబటి వెంకటేశ్వరరావు వెల్లడించారు.

ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సర్పంచులు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, అధికారులు వాటికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో మండల తహసీల్దార్ కరుణశ్రీ, వివిధ గ్రామాల సర్పంచులు, మండల అధికారులు పాల్గొన్నారు.

బొక్క వెంకటేశ్వర్లు పార్థివ దేహానికి నివాళులర్పించిన సండ్ర



కల్లూరు, నవంబర్ 12 : ప్రజా జ్యోతి మండల పరిధిలోని చండ్రుపట్ల గ్రామానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రధాన అనుచరుడు ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు బొక్క వెంకటేశ్వర్లు మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చందుపట్ల లోని ఆయన నివాసానికి చేరుకుని పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు కట్ట అజయ్ కుమార్, పుర కౌన్సిలర్ పెడకంటి రామకృష్ణ, గ్రామ సర్పంచ్ కాటమనేని రమాదేవి వెంకటేశ్వరావు, దేవరపల్లి భాస్కరరావు, పుసలూరు శ్రీనివాసరావు, పలువురు బి ఆర్ ఎస్ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని నివాళులర్పించారు.